TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 38 | మంగళవారం 30-09-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## నక్సలిజం శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగులు

### నక్సల్ రహిత భారత్ సదస్సులో అమిత్ షా కీలక వ్యాఖ్యలు

న్యూఢల్లీ: దేశంలో నక్సలిజం శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగులు పడుతున్న వేళ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టుల కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన ఆయన, వారు ఆయుధాలు వదిలి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామని తెలిపారు. ఈ క్రమంలో భద్రతా దళాల నుంచి ఒక్క బుల్లెట్ కూడా ప్రయోగించబోమని అమిత్ షా హామీ ఇచ్చారు.'నక్సల్ రహిత భారత్'పై నిర్వహించిన సదస్సు ముగింపు సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. ఇటీవల మావోయిస్టుల నుంచి వచ్చిన లేఖపై స్పందిస్తూ, "ఇప్పటివరకు జరిగినది పొరపాటేనని వారు పేర్కొనడం గమనార్హం. కాల్పుల విరమణ ప్రకటించాలని, లొంగిపోవాలనుకుంటున్నామని వారు సూచించారు. కానీ లొంగిపోవాలనుకుంటే విరమణ అవసరం లేదు. ఆయుధాలు వదిలి ముందుకు రండి. స్వాగతించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని పేర్కొన్నారు.

## లడఖ్ ప్రజలు, సంస్కృతిపై బిజెపి, ఆర్ఎస్ఎస్ దాడి



**తొవ్వ న్యూఢిలీ, సెప్టెంబర్ 29:** లడఖ్ ప్రజలు, వారి సంస్కృతి, సాంప్రదాయాలపై బిజెపి, ఆర్ఎస్ఎస్ దాడి చేస్తున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం పేర్కొన్నారు. లడఖ్‌ను ఆరవ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. "లడఖ్ ప్రజలు తమ గొంతుకను వినిపించాలని భావించారు. బదులుగా బిజెపి నలుగురు యువకులను చంపి, సోనమ్ వాంగ్‌చుక్‌ను జైలులో పెట్టింది. హత్యను ఆపండి. హింసను ఆపండి. బెదిరింపులను ఆపండి" అని ఎక్స్‌లో పేర్కొన్నారు. లడఖ్‌కు ఒక గొంతుక ఇవ్వాలని, ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. లెష్‌లో వరుసగా ఐదవరోజు కర్ఫ్యూ కొనసాగుతోంది. ఆంక్షల సడలింపుపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్ కవిందర్ గుప్తా భద్రతా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు ఆదివారం ప్రకటించాయి. పగటిపూట ఆంక్షలను సడలించే అవకాశం ఉందని ఆ వర్గాలు తెలిపాయి. శనివారం లె%ప% పట్టణంలో మొదటిసారి దశలవారీగా నాలుగు గంటలపాటు ఆంక్షలను సడలించారు. పట్టణంలో మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.

# సమరానికి సై

## స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూలు ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం

**రెండు దశల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు**

**అక్టోబరు 23, 27న పోలింగ్.. నవంబరు 11న ఫలితాలు**

**పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులకు మూడు దశల్లో**

**వీటికి పోలింగ్ రోజే ఫలితాలు.. రాష్ట్రంలో అమల్లోకి కోడ్**

**ప్రభుత్వ గెజిట్ ఆధారంగా షెడ్యూల్**

**రాణి కుముదిని**



**హైదరాబాద్, సెప్టెంబరు 29:** కొద్ది నెలలుగా రాజకీయ వర్గాల్లో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది! స్థానిక సమరానికి రంగం సిద్ధమైంది! స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది! జడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీ సర్పంచి, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) షెడ్యూల్‌ను ప్రకటించింది. జడ్పీటీసీ, ఎంపీటీసీలకు రెండు (అక్టోబరు 23, 27 తేదీలు) దశల్లో, సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు మూడు (అక్టోబరు 31, నవంబరు 4, 8వ తేదీల్లో) దశల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ ప్రక్రియ అక్టోబరు 9న ప్రారంభమై.. నవంబరు 11న ముగియనుంది. సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు పోలింగ్ రోజునే ఓట్లు లెక్కించి అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ పదవులకు మాత్రం నవంబరు 11న ఓట్లను లెక్కించి, ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) జూలై 15వ తేదీ వరకు సిద్ధం చేసిన ఓటర్ల తుది జాబితా ఆధారంగా పంచాయతీ, వార్డుల వారీగా డీపీవోలు, ఎంపీడీవోల ద్వారా పరిశీలన జరుపుతారు. కాగా, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు పార్టీ గుర్తులతోనే ఎన్నికలను నిర్వహిస్తారు. సర్పంచి, వార్డు సభ్యుల ఎన్నికలు మాత్రం పార్టీరహితంగా చేపడతారు. ఇందుకు అనుగుణంగా ఎస్ఈసీ ఎన్నికల సామగ్రిని ఇప్పటికే సిద్ధం చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కేటాయించాల్సిన గుర్తులు, బ్యాలెట్ పత్రాలను ఇప్పటికే ముద్రించారు. స్థానికంగా వచ్చే నామినేషన్ల ఆధారంగా ఆయా గుర్తులను అభ్యర్థులకు కేటాయిస్తారు.

**ప్రభుత్వ గెజిట్ ఆధారంగా షెడ్యూల్: రాణి కుముదిని**

రాష్ట్రంలోని జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఖాళీల పరిధిలో ఎన్నికలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన గజిట్ నోటిఫికేషన్ ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ఖరారు చేశామని వెల్లడించారు. ఎస్ఈసీ కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్, ఆ శాఖ డైరెక్టర్ సృజన, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు. "అక్టోబరు 9 నుంచి నవంబరు 11 వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుంది. షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఇప్పటి నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం అందజేసిన ఓటరు జాబితాను ఆధారంగా చేసుకొని తుది ఓటర్ల జాబితాను గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా ఇప్పటికే ప్రకటించాం. విడతల వారీగా చేపట్టే ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసే రోజు నుంచే ఆ విడత ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలవుతుంది. పోలింగ్ పూర్తయిన తర్వాత అదే రోజు పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతాం" అని వివరించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎక్కడా అడ్డంకులు లేకుండా సమర్థంగా నిర్వహించేలా కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు.

**ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలుంటే అనర్హులు**

స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు కంటే ఎక్కువమంది పిల్లలుంటే అనర్హులనే వి?ధానం ఏళ్ల తరబడి కొనసాగుతోంది. అయితే, ఈ ఎన్నికల్లో దానికి సడలింపు ఇస్తారని ఆశావహులు భావించినా..ప్రభుత్వం ఏ నిర్ణయం ప్రకటించలేదు. దీంతో ఈ ఎన్నికల్లో ఇద్దరి కన్నా ఎక్కువమంది పిల్లలున్నవారు పోటీకి అనర్హులేనని సంబంధిత విభాగాలు వెల్లడించాయి. ఎక్కువ మంది పిల్లల నిబంధనను ఏపీలో ఇటీవల ఎత్తివేశారు.


## పంచాయతీ కార్యదర్శులకు రూ.104 కోట్ల బకాయిల విడుదల

**మంత్రి సీతక్క వెల్లడి**



హైదరాబాద్, సెప్టెంబరు 29: రాష్ట్రంలోని పంచాయతీ కార్యదర్శులకు రావాల్సిన రూ.104కోట్ల పెండింగ్ బకాయి లను రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిందని పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధిశాఖ మంత్రి సీతక్క తెలిపారు. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య చర్యలు, నీటి సరఫరా మోటార్ల మరమ్మతులకు, ఇతర పనులకు సొంతంగా ఖర్చు చేసినట్లు పంచాయతీ కార్యదర్శులు ఇటీవలే మంత్రి సీతక్క దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ప్రభుత్వం ఈ బకాయిలను విడుదల చేసిందని మంత్రి పేర్కొన్నారు. రూ.104కోట్ల విడుదలతో పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ అయ్యాయని సీతక్క తెలిపారు. ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిల్లో మంగళవారం రూ.300 కోట్లయినా విడుదల చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వెంటనే బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాల సంఘం ప్రతినిధులు భట్టిని కలిశారు. దీనిపై స్పందించిన ఆయన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిధులు కేటాయిస్తామని చెప్పారు. అంతకుముందు సంఘం ప్రతినిధులు మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డిని, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను కలిశారు.

## బాకీ కార్డుతో రేవంత్ భరతం పడతాం



**హైదరాబాద్, సెప్టెంబరు 29:** కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ ప్రారంభించిన బాకీ కార్డు ఉద్యమంతో రేవంత్‌రెడ్డి సర్కారు భరతం పడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయహస్తం పేరిట కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలు ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారనున్నాయని వ్యాఖ్యానించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో టీడీపీ సీనియర్ నేత ప్రదీప్ చౌదరి బీఆర్ఎసలో చేరారు. గులాబీ కండువా కప్పి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడారు. తామిచ్చిన హామీలను ప్రజలు మరచిపోయారన్న భ్రమలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని, వారి అబద్ధపు హామీలను అందరికీ గుర్తు చేసేందుకే బాకీ కార్డు ఉద్యమాన్ని చేపట్టామన్నారు. ఎన్నికలు ఏవైనా విజయం బీఆర్ఎస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వ అసమర్ధతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరవయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధిదీపాలు వెలగడంలేదని మండిపడ్డారు. కాగా, సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ ఎక్స్‌వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

## జీఎస్టీ తగ్గింపుతో పెరిగిన పొదుపు

**ఒక్కో కుటుంబానికి ఏటా రూ.20వేలు ఆదా:**

**ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) విషయంలో ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను ప్రధాని మోదీ సమర్థించు కున్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడుతూ 'ప్రగల్భాలు పలికేవారి' (బయాన్ బహదూర్) మాటలకేమిగానీ జీఎస్టీ తగ్గింపు కారణంగా ప్రజలకు సొమ్ము ఆదా అయిందని చెప్పారు. యూపీఏ పాలనతో పోల్చినప్పుడు సంవత్సరానికి రూ.లక్ష వ్యయం చేసే కుటుంబం ప్రస్తుతం రూ.20వేలను మిగుల్చుకోగలుగుతోందని చెప్పారు. సోమవారం ప్రధాని మోదీ ఇక్కడ బీజేపీ ఢిల్లీ శాఖ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ జీఎస్టీ తగ్గింపుతో పాటు ఆదాయపు పన్నులో మినహాయింపులు ఇచ్చిన కారణంగా ప్రతియేటా ఒక్కో కుటుంబానికి రూ.2.5 లక్షల మేర ఆదా అవుతోందని తెలిపారు. ఈ సంస్కరణలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ముఖ్యంగా ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ప్రచారం చేయాలని కార్యకర్తలను కోరారు.

## విదేశీ సినిమాలపై 100శాతం టారిఫ్

**ఫర్నిచర్‌పైనా సుంకాల పెంపు.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన**

**భారత చిత్ర పరిశ్రమపై ప్రభావం**

**నెట్‌ఫ్లిక్స్ షేరు ధరలో 1.5% తగ్గుదల**



**వాషింగ్టన్, సెప్టెంబరు 29:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం మరోసారి టారిఫ్‌ల కొరడా ఝుళిపించారు. ఈసారి విదేశీ సినిమాలపై సుంకాలను 100% మేర పెంచారు. విదేశీ ఫర్నిచర్‌పైనా సుంకాలను పెంచనున్నట్టు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. వినోద, తయారీ రంగాల ఉద్యోగాలను తిరిగి అమెరికాకు తీసుకొచ్చేం దుకు ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో పోస్టులు పెట్టారు. హాలీవుడ్‌పై దృష్టి సారించిన ఆయన విదేశీ పోటీదార్ల కారణంగా సినిమా పరిశ్రమపై అమెరికా ఆధిపత్యం తగ్గిందని అభిప్రాయపడ్డారు. "మన సినీ నిర్మాణ వ్యాపారాన్ని ఇతర దేశాలు దొంగిలించాయి. చిన్న పిల్లల చేతిలోని క్యాండీని లాక్కొన్నట్టు తీసుకెళ్లిపోయాయి. ముఖ్యంగా బలహీన, అసమర్థ గవర్నర్ కారణంగా కాలిఫోర్నియా నష్టపోయింది. చిరకాలంగా, ముగింపంటూ లేకుండా సాగుతున్న ఈ సమస్యను పరిష్కరించడానికి అమెరికా బయట నిర్మించిన అన్ని సినిమాలపై 100%టారిఫ్ విధించాలని ప్రతిపాదిస్తున్నా" అని పేర్కొన్నారు. తర్వాత మరో పోస్టు పెడుతూ ఒకప్పుడు ఫర్నిచర్ తయారీ రంగంలో ఒక వెలుగువెలిగిన నార్త్ కరోలినా రాష్ట్రానికి పూర్వ వైభవం తెచ్చేందుకు విదేశీ ఫర్నిచర్‌పై టారిఫలు పెంచుతామని తెలిపారు. "చైనా, ఇతర దేశాల కారణంగా నార్త్ కరోలినా ఫర్నిచర్ వ్యాపారాన్ని పూర్తిగా కోల్పోయింది. ఆ రాష్ట్రాన్ని మళ్లీ 'గ్రేట్'గా మార్చేందుకు అమెరికాలో తయారుచేయని ఫర్నిచర్‌పై టారిఫలు పెంచుతాం" అని పేర్కొన్నారు. ట్రంప్ నిర్ణయం భారత సినీ పరిశ్రమపై భారీగా ప్రభావం చూపనుంది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం అమెరికా, కెనడాల్లో ఏ సమయంలో చూసినా 1,000కిపైగా భారత భాషల సినిమాలు ఆడుతుంటాయి. భారత దేశ నిర్మాతలు, అమెరికా డిస్ట్రిబ్యూటర్లు కలిసి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. అందువల్ల విదేశాల్లో నిర్మించిన సినిమాలపై 100% టారిఫ్ విధించే చట్టబద్ధమైన అధికారం అధ్యక్షుడికి ఉందా అన్నదానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆ పాపం విజయ్‌దే!

## జనాన్ని పోగేయడానికే కరూర్‌కు ఆలస్యంగా వచ్చారు

**అనుమతి లేకుండా రోడ్‌షో చేశారు**

**విద్యుత్ సరఫరానూ ఆపేయమన్నారు**

**కరూర్ ఘోరంపై పోలీసుల ఎఫ్ఐఆర్**

**41కి చేరిన తొక్కిసలాట మృతుల సంఖ్య**



**చెన్నై/న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** తమిళనాడులోని కరూర్ జిల్లాలో ఈ నెల 27న నిర్వహించిన తమిళ వెట్రి కళగం(టీవీకే) ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. టీవీకే అధ్యక్షుడు, ఇళయ దళపతి విజయ్‌ను తప్పుబట్టారు. ఈ ర్యాలీకి విజయ్ ఉద్దేశపూర్వకంగానే ఆలస్యంగా వచ్చారని, అనుమతి లేకుండా రోడ్ షో నిర్వహించారని పేర్కొన్నారు. టీవీకే జిల్లా కార్యదర్శి మథియాళగన్.. 10 వేల మందికి మాత్రమే అనుమతి తీసుకున్నారని.. కానీ, 25వేల మందికి పైగా ర్యాలీకి వచ్చారని పేర్కొన్నారు. జనసమూహాన్ని పోగేయడానికే.. ఉద్దేశ పూర్వకంగా విజయ్ ఆలస్యం చేశారని తెలిపారు. "నిర్ణీత సమయం కంటే 4 గంటల పాటు విజయ్ ఆలస్యంగా వచ్చారు. జనాలు భారీగా వచ్చారని రాజకీయంగా ప్రకటించుకునేందుకే ఇలా చేశారు. అప్పటికే వేలాదిగా చేరుకున్న ప్రజలు ఎండలో నిలబడి అలసిపోయారు. ఈ కారణంగానే తొక్కిసలాటలో 11 మంది అక్కడే చనిపోయారు" అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. "వాస్తవానికి కరూర్ జిల్లా సరిహద్దుకు విజయ్ సాయంత్రం 4.45 గంటలకే చేరుకున్నారు. కానీ, అక్కడి నుంచి ఆయన కదలికలు ఆలస్యం చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా రోడ్ షో నిర్వహించారు. రాత్రి 7 గంటలకు వేలుసామిపురానికి చేరుకున్నారు. కానీ, అప్పటికే నియంత్రించలేని స్థాయిలో జనాన్ని సమీకరించారు. ఈ విషయాన్ని గుర్తించిన పోలీసు అధికారులు.. పరిస్థితి తీవ్రంగా మారిందని, ప్రజలకు ఊపిరాడే పరిస్థితి కూడా ఉండకపోవచ్చని మథియాళగన్‌ను హెచ్చరించారు. కానీ, ఆయన పట్టించుకోలేదు. చాలా మంది ప్రజలు విజయ్‌ను చూసేందుకు సమీపంలోని చెట్లెక్కారు. మరికొందరు రోడ్డు పక్కన ఉన్న నిర్మాణాల పైకప్పులపైకి ఎక్కారు. దీంతో వారి బరువుతో అవి కుప్పకూలాయి. వాటి కింద ఉన్నవారు ఊపిరి ఆడక ప్రాణాలు కోల్పోయారు. ఒకదశలో టీవీకే నేతలు విద్యుత్ సరఫరాను కూడా ఆపేయమన్నారు." అని ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. దీనిలో టీవీకే జిల్లా కార్యదర్శి మథియాళగన్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుషి ఆనంద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సీటీఆర్ నిర్మల్ కుమార్ పేర్లను చేర్చారు. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం

చికిత్స పొందుతున్న బాధితులను కలుసుకుని వివరాలు సేకరించారు. అదేవిధంగా ఘటన జరిగిన ప్రాంతంలోనూ పర్యటించి స్థానికులతో మాట్లాడారు.

**విద్యుత్‌కోత విధించాలని టీవీకే కోరింది!**

కరూర్‌లో విజయ్ ప్రసంగిస్తున్న సమయంలో స్టాలిన్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విద్యుత్ సరఫరా నిలిపివేసిందంటూ జరుగుతున్న ప్రచారాన్ని రాష్ట్ర విద్యుత్ బోర్డు ఖండించింది. విజయ్ ప్రసంగిస్తున్న సమయంలో విద్యుత్ సరఫరాను నిలిపేయాలని టీవీకే నిర్వాహకులు లేఖ ఇచ్చారని, అయితే ఆ వినతిని తాము తిరస్కరించామని బోర్డు అధికారులు తెలిపారు. ఆ లేఖను మీడియాకు విడుదల చేశారు. కాగా, తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య 41కి పెరిగింది. కరూర్ ప్రభుత్వాసుపత్రిలో ఓ మహిళ(61) సోమవారం కన్నుమూశారు. ప్రస్తుతం 11మంది ఐసీయూలో చికిత్స పొందుతుండగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, కరూర్ తొక్కిసలాట ఘటనపై బీజేపీ.. ఎనిమిది మంది ఎన్డీయే ఎంపీలతో కూడిన నిజనిర్ధారణ కమిటీని నియమించింది. ఈ బృందం కరూర్‌కు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించనుంది. ప్రమాదానికి దారితీసిన

**సెలవుల తర్వాతే విచారణ: హైకోర్టు**

కరూర్ తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణ చేపట్టాలంటూ టీవీకే దాఖలుచేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టేందుకు హైకోర్టు మదురై ధర్మాసనం నిరాకరించింది. తొక్కిసలాటలో డీఎంకే కుట్ర ఉందని టీవీకే తన పిటిషన్‌లో ఆరోపించింది. ఈ నేపథ్యంలో దీనిపై సీబీఐ దర్యాప్తు చేయించాలని కోరింది. అయితే, ప్రస్తుతం దసరా సెలవులు కావడంతో ఆ తర్వాతే పిటిషన్‌పై విచారణ చేపడతామని కోర్టు తెలిపింది.

**ఎవరినీ తప్పుబట్టలేం: నిర్మల**

కరూర్ దుర్ఘటనలో ఎవరినీ తప్పుబట్టలేమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సోమవారం కరూర్ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను కలిసి ఓదార్చారు. అనంతరం, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రధాని సూచనల మేరకు తాము కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులుగా బాధితులను పరామర్శించేందుకు వచ్చామని తెలిపారు. నిర్మల వెంట కేంద్ర మంత్రి మురుగన్ తదితరులు ఉన్నారు. కాగా, ఈ ఘటనపై సీఎం స్టాలిన్ సోమవారం మరోమారు స్పందించారు. ఏ పార్టీ నాయకుడైనా తన కార్యకర్తలు, ప్రజలు మరణించాలని కోరుకోరని.

# బీసీలకు దసరా కానుకగా 42% రిజర్వేషన్లు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌కు సహకరించాలని విజ్ఞప్తి
- రిజర్వేషన్‌లలో మార్పులు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించిందన్న మంత్రి
- న్యాయపరంగా, చట్టపరంగా ముందుకు వెళతామన్న పొన్నం ప్రభాకర్





**తొవ్వ,ప్రతినిధి ,సెప్టెంబర్ 29:**
ప్రజలందరికీ మంత్రులు పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం గాంధీభవన్‌లో మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. దసరా కంటే ముందే బీసీ బిడ్డలకు పండుగ వాతావరణం వచ్చిందన్నారు. మాతృమూర్తికి ప్రసవ వేదన అనేది ప్రకృతి ఇచ్చిన వరమని.. అలాగే 42 శాతం రిజర్వేషన్లు బీసీ బిడ్డలకు ఇచ్చిన వరంగా పేర్కొన్నారు. 'మేము ఎంతో మాకు అంతా వాటా' అని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేశారని.. కులగణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని... ఎవరి నోటి కాడ ముద్ద లాక్కోవడం లేదని స్పష్టం చేశారు. వాస్తవానికి బీసీలకు రిజర్వేషన్లలలో ఇంకా వాటా రావాలి కానీ కుదించుకొని 42 శాతం రావాలి అని అడుగుతున్నామని చెప్పుకొచ్చారు. పార్టీ మెప్పు కోసం, నాయకుల మెప్పు కోసం ఎవరూ మాట్లాడి సమాజంలో తలవంపులు తెచ్చుకోవద్దని అన్ని పార్టీల బీసీ నాయకులకు తాము కోరుతున్నామన్నారు. ఇది న్యాయపరమైన కోరికగా వెల్లడిరచారు. రిజర్వేషన్లు అమలు కాకపోతే బీసీ బిడ్డలు ఇంకా వెనకబడిపోతారన్నారు. జయలలిత బీసీ రిజర్వేషన్లు పెంచి 9 షెడ్యూలు పెట్టినప్పుడు జయలలిత పార్టీ కేంద్రంలో అధికారంలో లేదని తెలిపారు. రాష్ట్రాల్లో ప్రజలు కోరుకుంటున్నారు కాబట్టి కేంద్రం బిల్లుకు ఆమోదం తెలపాలని అన్నారు. 'అంతేకాని మీరే హామీ ఇచ్చారు.

మీరే చేయాలి అని బట్ట కాల్చి మీద వేస్తాం అంటే ఎలా?' అని మండిపడ్డారు. రాష్ట్ర పరిధిలో ఉన్న అన్ని ప్రయత్నాలు చేశామని....ఇప్పుడు కేంద్రం చేయాలన్నారు. అది చేయకపోగా అనుమానాలు ఉన్నాయి అంటున్నారని.. అనుమానాలు ఉంటే వ్యక్తం చేయమని కూడా చెప్పామన్నారు. అవేమీ చేయకుండా బీజేపీ నాయకులు కాళ్లలో కట్టే పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలందరికీ పోటీ చేసే అవకాశం దొరికింది... దయచేసి అన్ని వర్గాలు సహకరించాలని, 42 శాతం రిజర్వేషన్లు వ్యతిరేకించి బీసీ బిడ్డల ఆగ్రహానికి గురికావద్దని మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీహరి కోరారు.

# స్థానిక సమరానికి బీజేపీ సై..

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ప్రజలు విసిగిపోయారు
- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల
- మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు విమర్శలు
- ఎన్నికలను ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేశారని ఆరోపణ
- స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు తమవేనని ధీమా



**తొవ్వ ,ప్రతినిధి ,సెప్టెంబర్ 29:**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో, ఈ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్‌తో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఈ ఎన్నికల ఫలితాలు దానికి నిదర్శనంగా నిలుస్తాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రపతి, గవర్నర్ల పేర్లతో ఇప్పటివరకు ఎన్నికలను అనవసరంగా ఆలస్యం చేసిందని రాంచందర్ రావు విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఇప్పుడు రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా పూర్తి విరక్తితో ఉన్నారని ఆయన ఆరోపించారు. తమ పార్టీ విజయానికి బలమైన పునాదులు ఉన్నాయని రాంచందర్ రావు తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు తాను ఇప్పటికే 23 జిల్లాల్లో యాత్రలు పూర్తి చేశానని, మరో నాలుగు జిల్లాల పర్యటన మిగిలి ఉందని వివరించారు. ప్రజల నాడిని బట్టి చూస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఈరోజు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, రాష్ట్రంలో మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించనున్నారు.

# హైదరాబాద్‌లో ఇందిరమ్మ క్యాంటీన్లు ప్రారంభం

**ఇందిరమ్మ క్యాంటీన్‌లను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ,మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**



**తొవ్వ ,ప్రతినిధి ,సెప్టెంబర్ 29:**
హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది నగరం కొత్తగా మరికొన్ని ఇందిరమ్మ క్యాంటీన్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ లు బోర్కడే హేమంత్ సహదేవ్ రావు , అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, పంకజ, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ క్యాంటీన్ లలో లబ్ధిదారులకు సబ్సిడీతో రూ.5కే అల్పాహారం, రూ.5, భోజనం అందించబడుతుంది. జీహెచ్ఎంసీ ఒక్కో అల్పాహారం పై రూ.14, భోజనంపై రూ.24.83 ఖర్చు చేయనుంది. దీంతో ప్రతి లబ్ధిదారునికి నెలకు సగటున సుమారు రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. వీటి నిర్వాహణ బాధ్యతను హరే కృష్ణ హరే రామ ఫౌండేషన్ వీటి చూస్తుంది. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో హైదరాబాద్ లో పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారు, నిరుద్యోగులకు ప్రయోజనం కలగనుంది. ఈ నూతన ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎంపీ, ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ అధికారులు లబ్ధిదారులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ కృషి చేశారన్నారు. ప్రజల ఆశీస్సుల వల్ల ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక్క హైదరాబాద్ నగరంలోని 60 వేలకు పైగా రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించామన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తిగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇందిరమ్మ క్యాంటీన్ లను కూడా ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి నుంచి ఇందిరమ్మ క్యాంటీన్ లలో రూ.5కే అల్పాహారం కూడా అందిస్తామన్నారు.తర్వాత మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. పేదలకు, అల్పాదాయ వర్గాలకు ఇందిరమ్మ క్యాంటీన్ లు ఎంతో ప్రయోజనకరమన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో త్వరలో 150 ఇందిరమ్మ క్యాంటీన్ లు ప్రారంభించబోతున్నామని తెలిపారు. మహిళలను ప్రోత్సహిస్తూ స్వయం సహాయక సంఘాలకు క్యాంటీన్ లు కేటాయిస్తామని చెప్పారు. అనతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మింట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ అందరికీ చేరువగా ఉందన్నారు. పేదలు, అల్పదాయ వర్గాలకు ప్రయోజనకారిగా ఉందన్నారు. అలాగే ఇందిరమ్మ క్యాంటీన్ ల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ కోరారు.

## దేవులపల్లి రమేశ్‌కు జాతీయ సాహితీ కిరీటి పురస్కారం



**నంగునూర్, సెప్టెంబర్ 29**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కవి రచయిత దేవులపల్లి రమేశ్ కు జాతీయ సాహితీ కిరీటి పురస్కారం లభించింది. హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో జరిగిన శ్రీశ్రీ కళా వేదిక,155 వ పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా శ్రీశ్రీ కళా వేదిక, మేనేజింగ్ డైరెక్టర్ డా.కత్తి మండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, యువజన అధ్యక్షులు గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్, చేతుల మీదుగా కవి, రచయిత, బీసీ గురుకుల ఎంజేపీ తెలుగు అతిధి ఉపాధ్యాయుడు, దేవులపల్లి రమేశ్ ను సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను జాతీయ సాహితీ కిరీటి పురస్కారంతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రచయిత దేవులపల్లి రమేశ్,మాట్లాడుతూ. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన ప్రతి తెలుగు వారి మీద ఉందని జాతీయ స్థాయిలో సాహితీ కిరీటి పురస్కారం ఇచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్య లక్ష్మి, నూక సంపత్ కుమార్,సతీష్, విజయ్ కుమార్, కరుణాకర్,వివిధ రాష్ట్రాల కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులతో యువ డాక్టర్ ఆత్మహత్య



**తొవ్వ,ఖమ్మం,సెప్టెంబర్ 29:**
మహారాష్ట్ర షిర్డీలో ఖమ్మం జిల్లాకు చెందిన డాక్టర్ ఆత్మహత్య చేసుకున్నాడు. బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన మరీదు వినోద్ (30) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన మరీదు కిషోర్, కోటేశ్వరి దంపతులకు వినోద్ ఏకైక కుమారుడు.. వినోద్ ను ఉన్నతంగా చదివివించారు.. వినోద్ డాక్టర్ కావాలని కలలు కన్నాడు. రష్యాలో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు.. ఆ తర్వాత షిరిడీలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ప్రస్తుతం పీడియాట్రిక్ లో వినోద్ ఎండీ కోర్సు చదువుతున్నాడు. మరో ఆరు నెలల్లో కోర్సు పూర్తి కానుంది.. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజీలో హెచ్ఓడీ, కొందరు సిబ్బంది వేధింపులు గురి చేయడంతో మనస్థాపానికి గురైన వినోద్.. తన రూమ్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి దండ్రులు కష్టపడి, అప్పులు చేసి ఎన్నో ఆశలతో కొడుకును ఎంబిబిఎస్ చదివించారు.. పీజీ కూడా పూర్తి చేయించి..డాక్టర్ గా చూడాలని వారు ఎన్నో కలలు కన్నారు.. ఇంతలోనే.. వారి ఆశలు అడియాశలయ్యాయి.. వినోద్ చిన్నతనం నుంచి చదువుల్లో మెరిట్ స్టూడెంట్.. అని.. చదువే లోకంగా ఉండేవాడని గ్రామస్థులు తెలిపారు. వినోద్ ను తరచూ అవమానాలకు గురిచేయ్యడంతోపాటు.. వేధింపులకు గురిచేయ్యడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. కుమారుడి మృతితో తల్లి దండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.. వినోద్ మృతితో రాయన్నపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి..

## ముగిసిన మొదటి రోజు విచారణ

**ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు మొదటి రోజు విచారణ ముగిసింది**

**తొవ్వ,ప్రతినిధి,సెప్టెంబర్ 29:**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు మొదటి రోజు విచారణ ముగిసింది. ఇవాళ(సోమవారం) ఉదయం 11 గంటల నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేల తరుపు న్యాయవాదులు పిటిషన్ దారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. విచారణకు పిటిషనర్లు కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, తరుపు న్యాయవాదులు హాజరయ్యారు. అలాగే.. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వారి తరుపు న్యాయవాదులు విచారణలో పాల్గొన్నారు.బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ స్పీకర్‌కు పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. రోజులు గడుస్తున్న స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదంటూ.. బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక ఆదేశాల జారీ చేసింది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది తాము పార్టీ మారలేదంటూ అఫిడవిట్ల పూర్వకంగా వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులు కూడా వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. ఈ మేరకు నాలుగు రోజులు ఎమ్మెల్యేల విచారణ కొనసాగునుంది. దీనిలో భాగంగా మొదటి రోజు విచారణ ముగిసింది. కాగా, విచారణ అనంతరం స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా..? లేదా సుప్రీంకోర్టును మరికొంత సమయం కోరుతారా..? అనేది రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# మాజీ మంత్రి రజనిపై ఫిర్యాదు

**- వైసీపీ డిజిటల్ బుక్ లో తొలి పిర్యాదు నమోదు - నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఆన్‌లైన్‌లో ఫిర్యాదు**

**- 2022లో తన ఇల్లు, ఆఫీసుపై రజని దాడి చేయించారని ఆరోపణ - వెంటనే చర్యలు తీసుకుని న్యాయం చేయాలని జగన్‌కు విజ్ఞప్తి**

**తొవ్వ ఏపీ న్యూస్ సెప్టెంబర్ 29:** వైసీపీ అధినేత జగన్ ఇటీవలే ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'డిజిటల్ బుక్' యాప్.. ఇప్పుడు ఆ పార్టీకే ఇబ్బందికరంగా మారింది. వైసీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే ఫిర్యాదు చేసేందుకు తీసుకొచ్చిన ఈ వేదికపై, ఏకంగా ఆ పార్టీ మాజీ మంత్రి విడదల రజనిపైనే తొలి ఫిర్యాదు నమోదు కావడం తీవ్ర కలకలం రేపుతోంది. తనపై దాడి చేయించారంటూ నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఈ ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే, 2022లో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని తన ఇల్లు, పార్టీ కార్యాలయం, కారుపై అప్పటి మంత్రి విడదల రజిని దాడి చేయించారని రావు సుబ్రహ్మణ్యం ఆరోపించారు. ఈ ఘటనపై చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని కోరుతూ ఆయన నేరుగా వైసీపీ 'డిజిటల్ బుక్' యాప్ ద్వారా జగన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం, యాప్‌లో ఫిర్యాదు నమోదు కాగానే వచ్చిన కంప్లైంట్ టికెట్‌ను ఆయన మీడియాకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, "మాజీ మంత్రి రజనిపై చర్యలు తీసుకుని, నాకు న్యాయం చేయాలని జగన్ గారిని కోరాను. ఈ ఫిర్యాదుపై సరైన విచారణ జరిపిస్తే, జగన్ చెప్పినట్లుగా ఈ యాప్ ద్వారా కార్యకర్తలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలుగుతుంది" అని పేర్కొన్నారు. టీడీపీ నేతలు తమను వేధిస్తున్న వారి పేర్లను 'రెడ్ బుక్'లో రాస్తున్నారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, వైసీపీ కార్యకర్తలకు తాము అండగా ఉంటామని భరోసా ఇస్తూ జగన్ ఈ 'డిజిటల్ బుక్' యాప్‌ను ప్రారంభించారు. ఇది కార్యకర్తలకు శ్రీరామరక్ష అని, అధికారంలోకి వచ్చాక ప్రతీ ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు సొంత పార్టీ మాజీ మంత్రిపైనే ఈ యాప్‌లో ఫిర్యాదు అందడంతో, వైసీపీ అధిష్టానం ఎలా స్పందిస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# రైలు కింద పడి ప్రేమజంట ఆత్మహత్య

**- పెద్దలు తమ పెళ్లికి ఒప్పుకోక పోవటంతో ఈ దారుణమైన నిర్ణయం**

**తొవ్వ ఏపీ న్యూస్ సెప్టెంబర్ 29:** గుంటూరు జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రైలు కింద పడి ఓ ప్రేమ జంట ప్రాణాలు తీసుకుంది. పెద్దలు తమ పెళ్లికి ఒప్పుకోక పోవటంతో ప్రేమికులు ఈ దారుణమైన నిర్ణయం తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. ముప్పాళ్ల మండలం దమ్మాలపాడుకి చెందిన గోపి.. తెనాలి మండలం అత్తోట గ్రామానికి చెందిన ప్రియాంక నరసరావుపేటలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతున్నారు. కాలేజీలో ఏర్పడ్డ పరిచయం కొంత కాలానికే ప్రేమగా మారింది. వీరి ప్రేమ సంగతి రెండు కుటుంబాల పెద్దలకు తెలిసింది. అయితే, వారు గోపి, ప్రియాంకల పెళ్లికి ఒప్పుకోలేదు. పెద్దలు తమ పెళ్లికి ఒప్పుకోకపోవటంతో ఇద్దరూ బాగా కృంగిపోయారు. పెద్దల నిర్ణయం కారణంగా విడిపోయి బతకటం కష్టమని భావించారు. విడిపోయి బతకటం కంటే కలిసి చావటం మేలనుకున్నారు. ఈ నేపథ్యంలోనే దారుణమైన నిర్ణయం తీసుకున్నారు. పేరేచర్ల రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ప్రాణాలు తీసుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మేడికొండూరు పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇరు



కుటుంబాల పెద్దలకు సమాచారం అందించారు. విషయం తెలియగానే గోపి, ప్రియాంకల తల్లిదండ్రులు గుండెలు అవిసేలా కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ సంఘటనతో దమ్మాలపాడు, అత్తోట గ్రామాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# షర్మిల మత ప్రచారం చేశారు..

**- వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడ్కెనా దేవాలయాలను సందర్శించారా?**

**- ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదు**

**- పీవీఎన్ మాధవ్ కీలక వ్యాఖ్యలు**




**తొవ్వ అంతర్జాలం సెప్టెంబర్ 29:** ఢల్లీ: హిందువుల మనోభావాలకు విఘాతం కలిగించేలా ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి వ్యాఖ్యలు చేశారని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. టీటీడీ నిధులతో సుమారు 5 వేల దేవాలయాల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలు ఆర్ఎస్ఎస్ ఎజెండా అని షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలపై పరిజ్ఞానం లేకుండా, అవివేకంగా షర్మిల మాట్లాడారని విమర్శించారు. ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఇవాళ(సోమవారం) మీడియాతో మాట్లాడారు. వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడ్కెనా దేవాలయాలను సందర్శించారా? అని మాధవ్ ప్రశ్నించారు. మత ప్రచారాలు స్వయంగా భర్తతో కలిసి చేశారని ఆరోపించారు. మత మార్పిడి చేయాలని పెద్ద ప్రయత్నం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై షర్మిల చేసిన వ్యాఖ్యలకు గానూ కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి గతంలో ఏడుకొండలు మూడు కొండలుగా మార్చాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. టీటీడీ నిధులు ఎలాంటి దుర్వినియోగం అవ్వడం లేదని స్పష్టం చేశారు. నిధులను ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప న్కెవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని మాధవ్ వెల్లడించారు.

# బంగ్లాదేశ్‌లో గిరిజన బాలికపై సామూహిక లైంగికదాడి..



**తొవ్వ ,అంతర్జాలం సెప్టెంబర్ 29:** బంగ్లాదేశ్‌లో ఓ గిరిజన బాలికపై జరిగిన సామూహిక ల్కెంగికదాడి స్థానికంగా జాతుల మధ్య చిచ్చు రాజేసింది. ఆదివాసీ తెగలకు, వలస వచ్చిన బెంగాలీ వర్గాలకు మధ్య చెలరేగిన తీవ్ర ఘర్షణల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, సైనికులు, పోలీసులు సహా పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. భారీగా భద్రతా బలగాలను మోహరించినా హింస అదుపులోకి రాకపోవడంతో ఆగ్నేయ బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భయానక వాతావం ˇణం నెలకొంది.భారత్-మయన్మార్ సరిహద్దుల సమీపంలోని చిట్టగాంగ్ కొండ ప్రాంతమైన ఖగ్రాఛారి జిల్లాలో మంగళవారం ఎనిమిదో తరగతి చదువుతున్న ఓ గిరిజన బాలిక ట్యూషన్ నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా సామూహిక ల్కెంగికదాడికి గురైంది. అర్ధరాత్రి సమయంలో అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను గుర్తించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. శనివారం నుంచి నిరసనలు ఉద్ధృతం చేసి, ట్కెర్లు కాల్చి, చెట్లను అడ్డంగా వేసి రహదారులను దిగ్బంధం చేశాయి. దీంతో ఆదివారం నాటికి ఈ ఆందోళనలు హింసాత్మక ఘర్షణలుగా మారాయి. ఖగ్రాఛారి జిల్లా కేంద్రంలో మొదల్కెన అల్లర్లు క్రమంగా ఇతర ప్రాంతాలకూ వ్యాపించాయి. ఇరు వర్గాల వారు ఒకరి వ్యాపార సముదాయాలపై, ఇళ్లపై మరొకరు దాడులు చేసుకుంటూ నిప్పు పెట్టారు. దీంతో జిల్లా కేంద్రానికి 36 కిలోమీటర్ల దూరంలోని గుయిమారా ప్రాంతంలో పరిస్థితి చేయిదాటింది. అక్కడ జరిగిన కాల్పుల్లో ముగ్గురు మరణించారని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ అహ్సాన్ హబీబ్ మీడియాకు తెలిపారు. మృతదేహాలను ఖగ్రాఛారి సదర్ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన చెప్పారు. మృతులు ఏ వర్గానికి చెందినవారో అధికారులు వెల్లడిరచలేదు. ఈ ఘర్షణల్లో 13 మంది సైనికులు, ముగ్గురు పోలీసులు కూడా గాయపడినట్లు హోంమంత్రిత్వ శాఖ ప్రకటించింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు జిల్లా యంత్రాంగం ఖగ్రాఛారి పట్టణంలో, సమీప ప్రాంతాల్లో సెక్షన్ 144 విధించింది. సైన్యం, సరిహద్దు భద్రతా దళం, పోలీసులు గస్తీ కాస్తున్నప్పటికీ, ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. అక్కడ కర్ఫ్యూ వాతావరణం నెలకొందని స్థానిక జర్నలిస్టులు తెలిపారు.

## అంత ప్రేమ ఉంటే.. మీ ఆస్తులు మొత్తం సమాజానికి ఇచ్చేయ్..

**- షర్మిలకు యామిని శర్మ సూచన**



**తొవ్వ ఏపీ న్యూస్,సెప్టెంబర్ 30:** ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యామిని శర్మ విమర్శలు గుప్పించారు. దళితవాడల్లో 5వేల గుడులను టీటీడీ తరఫున కట్టిస్తామని తిరుపతిలో సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనను వైఎస్ షర్మిల అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో షర్మిల వ్యాఖ్యలను యామిని శర్మ ఖండిరచారు. ప్రజలు చెల్లించే పన్నులతో నడిచే ప్రభుత్వానికి, హిందువులు హుండీలో వేసే ముడుపులతో సేవ చేసే ధార్మిక సంస్థలకు తేడా తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. టీటీడీ ద్వారా మరో 5 వేల ఆలయాలను నిర్మిస్తామని సీఎం చెప్పగానే షర్మిల సమాజసేవ, అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని యామిని శర్మ మండిపడ్డారు. భక్తులు ఇచ్చిన నిధులను టీటీడీ ధూపదీప న్కెవేద్యాల కోసం, ధార్మిక వ్యాప్తి కోసం ఖర్చు పెడుతోందని తెలిపారు. హిందూ ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వ సొమ్ములు తీసుకోవడం లేదని స్పష్టం చేశారు ప్రభుత్వమే దేవాదాయ శాఖ ద్వారా ఆలయాల నుంచి పన్నులు వసూలు చేస్తోందని అన్నారు. అదికాకుండా టీటీడీ ఇప్పటికే ఎన్నో ప్రజోపయోగ కార్యక్రమాలు చేస్తోందని ఆమె గుర్తుచేశారు.ప్రజలపై అంత ప్రేమ ఉంటే మీ ఆస్తులు మొత్తం సమాజానికి ఇవ్వాలని షర్మిలకు యామినీ సూచించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ గురించి మాట్లాడే హక్కు ఆమెకు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా దళితులను ఓటు బ్యాంకుగానే చూసిందని విమర్శించారు.

## అమెరికాలో మరోసారి తుపాకీ మోత..



అమెరికాలో మరోసారి తుపాకీ మోత మోగింది. మిషిగాన్ రాష్ట్రంలోని ఓ చర్చిలో ప్రార్థనలు జరుగుతున్న సమయంలో ఓ దుండగుడు సృష్టించిన బీభత్సంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, మరో 9 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల ఎదురుకాల్పుల్లో నిందితుడు హతమయ్యాడు. గ్రాండ్ బ్లాంక్ పట్టణంలోని 'చర్చ్ ఆఫ్ జీసస్ క్రైస్ట్ ఆఫ్ లాటర్-డే సెయింట్స్'లో ఆదివారం ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో ప్రార్థనల్లో నిమగ్నమై ఉండగా, 40 ఏళ్ల వ్యక్తి కారుతో నేరుగా చర్చిలోకి దూసుకొచ్చాడు. అనంతరం విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డాడని గ్రాండ్ బ్లాంక్ టౌన్‌షిప్ పోలీస్ చీఫ్ విలియం రెన్యే మీడియాకు వెల్లడిరచారు. ఈ దాడి తర్వాత నిందితుడు ఉద్దేశపూర్వ కంగానే చర్చికి నిప్పుపెట్టినట్లు తాము భావిస్తున్నామని ఆయన తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులను చూసిన నిందితుడు వారిపై కూడా కాల్పులు జరపడంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో దుండగుడు అక్కడికక్కడే మరణించాడని చీఫ్ రెన్యే ధ్రువీకరిం చారు. కాల్పుల అనంతరం చర్చిలో చెలరేగిన భారీ మంటలను అగ్నిమా పక సిబ్బంది అదుపులోకి తెచ్చారు. గాయపడిన వారిని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ భయానక ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా ద్వారా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మిషిగాన్ గవర్నర్ గ్రెట్చెన్ విట్మర్ స్పందిస్తూ, "గ్రాండ్ బ్లాంక్ సమాజం కోసం నా హృదయం ద్రవిస్తోంది. ప్రార్థనా స్థలంలో హింసను ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమోదించలేం" అని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

## అర్జెంటీనాలో మహిళల దారుణ హత్య

**తొవ్వ ,అంతర్జాలం ,సెప్టెంబర్ 29:** అర్జెంటీనాలో ముగ్గురు మహిళల దారుణ హత్య ప్రకంపనలు సృష్టించింది. హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివారం రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో వేలాదిమంది ఆందోళనకారులు పార్లమెంట్‌కు కవాతు నిర్వహించారు. పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వారిని కఠినంగా శిక్షించాలని, భాదితులకు న్యాయం చేయాలని, స్త్రీ హత్యలను నివారించాలని వారు డిమాండ్ చేశారు. కిరాతకులు హత్య చేసిన వీడియోలను సోషల్ మీడియాలో ( ఇన్‌స్టాగ్రాం) ప్రత్యక్ష ప్రసారం చేయడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు. అయితే మేటా సంస్థ దీన్ని ధృవీకరించలేదు. నిరసనలు దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించాయి. మృతి చెందిన మహిళలు లారా గుట్రేజ్ ( 15 ), మోరెనా వెర్డి (20), బ్రెండా డెల్ కాస్టుల్లో (20)గా గుర్తించారు. ఈ ముగ్గురు 19వ తేదీ నుండి కనిపించకుండాపోయారు. ఐదు రోజుల అనంతరం బుదవారం ఓ ఇంటి వెనకాల వారి మృతదేహాలను కనుగోన్నారు. ఇది డ్రగ్స్ ముఠా పనేనని, బలీవియా సరిహద్దుల్లో ఐదుగురు అనుమానితులను పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. అయితే అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే అసల్కెన నిందితులను కాపాడుతున్నారని ఆందోళనకారులు విమర్శిసు న్నారు. మరోవైపు తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న మిలే ప్రభుత్వం ఈ ఘటనతో అక్టోబర్‌లో జరిగే ఎన్నికల్లో ఎదురీత తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు.





## 'క్రిష్ 4'లో రష్మిక మందన్నా..

**బీ-టౌన్‌లో వైరల్ అవుతున్న క్రేజీ న్యూస్!**

బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం క్రిష్ 4. ఈ సినిమాతోనే హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4కి హృతిక్ దర్శకత్వం వహిస్తున్నాడు. దాదాపు రూ.700 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో కథానాయికకు సంబంధించి ఒక క్రేజీ వార్త బీ టౌన్‌లో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో కథానాయికగా రష్మిక మందన్నా నటించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. అయితే, ఇది ఇంకా అధికారికంగా ధృవీకరించబడలేదు. కొన్ని బాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం, క్రిష్ 4 టీమ్ రష్మికను ఒక కీలక పాత్ర కోసం సంప్రదించిందని ఆమె కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. గతంలో 'క్రిష్' ఫ్రాంచైజీలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటించారు. అయితే ఈసారి మేకర్స్ కొత్త హీరోయిన్ కోసం చూస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే రష్మిక పేరు వినిపిస్తుంది.

## చరిత్ర నేపథ్యంలో గత వైభవ

అషికా రంగనాథ్, ఎస్ఎస్ దుశ్యంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కన్నడ



ఫాంటసీ డ్రామా 'గత వైభవ'. సింపుల్ సుని దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 14న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ నేపథ్యంలో సోమవారం టీజర్‌ను విడుదల చేశారు. చరిత్ర, పురాణాల నేపథ్యంలో టీజర్ ఆసక్తికరం గా సాగింది. నాయకానాయికల పర్‌ఫార్మెన్స్ ప్రధానాకర్షణగా నిలిచింది. భారతీయ పురాణాల ఆధారంగా తయారుచేసుకున్న వినూత్నమైన కథ ఇదని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి జూదా సాంధి సంగీత దర్శకుడు. 'నా సామిరంగా' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించింది కన్నడ భామ అషికా రంగనాథ్. ప్రస్తుతం ఆమె తెలుగులో చిరంజీవి సరసన 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే.



## తప్పుడు వార్తలు నమ్మొద్దు!

సోమవారం సాయంత్రం సోషల్ మీడియా అంతటా ఓ షాకింగ్ రూమర్ వైరల్ అయ్యింది. 'సినీనటి కాజల్‌కు యాక్సిడెంట్.. పరిస్థితి విషమం..' అనేది ఆ రూమర్ సారాంశం. ఈ వార్త చూసి నమ్మేసిన కొందరు నెటిజన్లు, ఆందోళనతో కాజల్‌ను ట్యాగ్ చేస్తూ పోస్టులు పెట్టారు. దాంతో కాజల్ స్పందిస్తూ.. 'నా ఆరోగ్యం విషమంగా ఉందంటూ ఓ వార్త సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. కొందరైతే ఇంకాస్త ముందుకెళ్లి అసలు 'నేను లేను' అంటూ కూడా పోస్టులు పెట్టేస్తున్నారు. వాటిని చూసి నవ్వుకున్నాను. ఎందుకంటే అంతకు మించిన ఫన్నీ న్యూస్ వేరొకటి ఉండదు. ఇలాంటి తప్పుడు వార్తలు ఎవరూ నమ్మొద్దు. అవన్నీ అవాస్తవాలు. దేవుడి దయవల్ల నేను క్షేమంగా.. సురక్షితంగా ఉన్నాను. దయచేసి ఇలాంటి అబద్ధాలను ప్రచారం చేయకండి ప్లీజ్' అంటూ వాపోయారు కాజల్ అగర్వాల్. ప్రస్తుతం ఆమె బాలీవుడ్ 'రామాయణ'లో మండోదరిగా నటిస్తున్న విషయం తెలిసిందే. అలాగే 'ఇండియన్ 3'లో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు.



## ఏంటీ బ్యూటీ డల్‌గా ఉన్నావు..

అందాల ముద్దుగుమ్మ భాగ్య శ్రీ బోర్సే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి చాలా తక్కువ సమయమే అయినప్పటికీ యూత్‌లో మాత్రం మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ మధ్య ఎవరినోట విన్నా ఈ అమ్మడు పేరే వినిపిస్తుంది. అంతలా తన అందంతో అందరినీ మాయ చేసింది ఈ బ్యూటీ. భాగ్య శ్రీ బోర్సే మాస్ మహారాజ్ రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ మూవీలో నటించి మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

## దుర్గా మాతా మాల దారులకు అన్నదానం నిర్వహిస్తున్న దాతలు

### .పార్వతీ హతిరం నాయక్



తొవ్వ, గార్ల సెప్టెంబర్ 29బీ
గార్ల మండల కేంద్రం లోని సమతా హైస్కూల్ లో దుర్గా మాత నవరాత్రులను పురస్కరించుకుని సోమవారం బానోత్ పార్వతీ హతిరాం నాయక్ లు భవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాలధారణ స్వాములకు,భక్తులకు మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక నాయకులు, భవానీ మాల దారులు,భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

తొవ్వ,గార్ల సెప్టెంబర్ 29బీ





తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ పండుగ.గార్ల మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రకృతి లో లభించే వివిధ రకాలైన పూలతో అలంకరించి భారీ బతుకమ్మ ను పేరుస్తారు.మండల కేంద్రం లో జరుగుతున్న సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా బారి బతుకమ్మ, మండల కేంద్రానికి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్-సుజాత దంపతులు ప్రత్యేక దృష్టి సారించి తయారీ చేసిన ఈ బతుకమ్మ సుమారుగా పది అడుగుల ఎత్తు ఉండడంతో మహిళలు, స్థానిక ప్రజలు ఈ భారీ బతుకమ్మ వద్ద
సెల్ఫీ లు,ఫోటోలు దిగుతూ సందడి చేశారు.

## భవానీ మాల దారులకు పది వేల ఆర్థిక సహాయం

### .గంగావత్ రాంసింగ్ నాయక్



తొవ్వ, గార్ల సెప్టెంబర్ 29బీ
దేవి నవరాత్రులలో స్థానిక వర్తక సంఘం భవనం లో దుర్గా మాత సన్నిధిలో మాల ధారణ చేసిన స్వాములకు ఇన్ కాం ట్యాక్సీ మాజీ అధికారి గంగావత్ రాంసింగ్ నాయక్ పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో కొమ్రరాజు జగదీష్, సాయి,భక్తులు తదితరులు ఉన్నారు.

# మద్యం షాపులకు మొదలైన దరఖాస్తులు,

## 2025 27 సంవత్సరానికి దరఖాస్తులు భారీగా రావచ్చు,

### ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జై చిరంజీవి,



తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి సెప్టెంబర్ 29,
జిల్లాలో మద్యం (వైన్స్) షాపులకు నేటి నుంచి నూతన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి చిరంజీవి తెలిపారు. సోమవారం ఆయన తొవ్వ దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ 2025 27 సంవత్సరానికి ఒకటి 12 25 నుండి 31 12 27 వరకు వైన్స్ షాపులకు సంబంధించిన నోటిఫికేషన్ ఈనెల 26న విడుదల చేయటం జరిగిందని అన్నారు. సోమవారం 29వ తారీకు నుండి దరఖాస్తులు స్వీకరణ చేస్తున్నామని అన్నారు. దరఖాస్తు చేయాలనుకున్నవారు అన్ని నిబంధనలతో దరఖాస్తులు చేయాలని కోరారు. మొదటగా మహబూబాబాద్ మున్సిపాలిటీలోని షాప్ నెంబర్ జి జెడ్ ఎస్ ఐ నెంబర్ 009 గల షాపుకి బయ్యారం కు చెందిన కొత్త రవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాకు చెందిన ఆమంచి శ్రీదేవి మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని జి జెడ్ ఎస్ ఐ నెంబర్ 031 దరఖాస్తు చేయడం జరిగిందని అన్నారు. మొదటి రజు రెండు దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.

## పండుగ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగ కూడదు,

### ఆనందాలు సంతోషాల మధ్య పండగ జరుపుకోవాలి,

### మహిళల పండుగ, సంతోషంగా జరుపుకోవాలి

### సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గంద్ర సంతోష్,




తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి సెప్టెంబర్ 29,
మహిళల పండుగ మహిళలు సంతోషంగా పండగ జరుపుకోవాలని సిరోలు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గంద్ర సంతోష్ అన్నారు. సోమవారం తొవ్వ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ మహిళలు ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలకు ఆటంకం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దసరా పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు పోలీసులు కృషి చేస్తున్నామని అన్నారు. మధ్యమధ్యలో మహిళలను దూషించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యువకులు మద్యం సేవించి బైక్ రేసింగ్ లాంటివి చేస్తే పిడి ఆక్టర్ నమోదు చేస్తామని హెచ్చరించారు. సిరోలు మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య పండగ జరుపుకోవాలని ఆయన కోరారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన 100కు డయల్ చేసి చెప్పాలని కోరారు. పోలీసులు ప్రజల క్షేమం కోరి రక్షణ ఇవ్వగలిగే వారే నని అన్నారు.

## సుంకిశాల లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సై యుగేందర్ గౌడ్



యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 29
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకి శాల గ్రామంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ సత్యం సార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దుర్గామాత కమిటీ సభ్యులు ఎస్సైని సాల్వాతో సన్మానించారు. ఈ సందర్భంగా పైళ్ళ మహేందర్ రెడ్డి పుష్పలత ,శశికళ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 29:
వలిగొండ మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర సమర యోధుడు విప్లవ యోధుడు యువతకి ఆదర్శం షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ సభ్యులు దయ్యాల భాస్కర్,లోడే శ్రీకాంత్, కల్కురి ప్రవీణ్,బర్మా చందు ,బాల శంకర్,బన్నీ, దిలీప్, లింగస్వామి, మచ్చగిరి, సుధాకర్,ఉమేష్, శ్రీనాథ్ , శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తగ్గిన జీఎస్టీ బోర్డులు ప్రతి దుకాణంలో ఏర్పాటు చేయాలి

### వినియోగదారుల సంఘం అధ్యక్షులు కొడారి వెంకటేష్



యాదాద్రి జిల్లా: భువనగిరి: తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 29
ఇటీవల కేంద్ర ప్రభుత్వం, వివిధ వస్తువులపై తగ్గించిన జీఎస్టీ వివరాలను తెలిపే బోర్డులను అన్ని దుకాణాల్లో ఏర్పాటు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పలు ( ప్రిన్స్ మెడికల్ హాల్, అపోలో ఫార్మసీ) దుకాణాలను సందర్శించి, తగ్గించిన జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్) బోర్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సుమారు 400 రకాల వస్తువుల పై తగ్గించిన జీఎస్టీ, సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి వచ్చిన కారణంగా పాత నిల్వ ఉన్న వస్తువులను దుకాణదారులు తగ్గించిన జీఎస్టీ ప్రకారమే అమ్మకాలు జరుపాలని, లేనిచో వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1915, లేదా వాట్సాప్ నెంబర్ 8800001915 కి పిర్యాదు చేయాలని ఆయన కోరారు. పిర్యాదు చేసిన వివరాలు కేంద్ర ప్రభుత్వానికి చేరుతాయని ఆయన అన్నారు. పాత స్టాక్ విషయంలో వచ్చే నష్టాన్ని దుకాణాల యజమానులు లేదా కంపెనీ యాజమాన్యాలు భరించాలని ఆయన అన్నారు. ప్రతి రోజు వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, తగ్గిన జీఎస్టీ వివరాలు తెలుసుకొని, తగ్గిన జీఎస్టీ ప్రకారం వస్తువులను కొనుగోలు చేయాలని ఆయన కోరారు.






## సద్దుల బతుకమ్మ పండగ సంబరాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తొవ్వ ,పర్వతగిరి ,సెప్టెంబర్ 29:
తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ వేడుకలలో ఆఖరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ ను మాజీ మంత్రి దయాకర్ రావు కుటుంబ సభ్యులు గ్రామా ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు సోమవారం పర్వతగిరి మండల కేంద్రంలోని మంత్రి నివాసంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు దంపతులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి కోలాటాలు ఆటాపాటలతో యువతులు, మహిళలతో కలిసి బతుకమ్మ అడి ఉత్తేజంగా సందడి చేశారు.,



## అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### తొర్రూరు పెద్ద చెరువు వద్ద సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి





తొవ్వ ,ప్రతినిధి సెప్టెంబర్ 24:
తొర్రూరు పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద సద్దుల బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడి పండుగలో భాగమయ్యారు.. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఈ పండుగ మన సంప్రదాయాలు, సంస్కృతి, సాంఘిక ఐక్యతను ప్రతిబింబిస్తుందని అన్నారు. బతుకమ్మలో ఉపయోగించే పూలకు ఉన్న ఔషధ గుణాలు ప్రకృతి పట్ల మన అనుబంధాన్ని గుర్తుచేస్తాయని తెలిపారు. పల్లెల్లో, పట్టణాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం తెలంగాణ ప్రత్యేకత అని పేర్కొన్నారు..రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు , పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ రాష్ట్ర ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేశారు..




...

**2 ఓట్లు వున్నచోట సర్పంచ్ వారికే రిజర్వ్ ...**

**ఎస్సి సామజిక వర్గాలే లేని ఊర్లో వారికీ కేటాయింపు ,అక్టోబర్ 08 లోపు వాయిదా పడుతాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం**

**తొవ్వ ,ప్రతినిధి ,సెప్టెంబర్ 29:**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఇవాళ విడుదలైంది. ఎన్నికల అధికారి ఎస్ఈసీ రాణికుముదిని అక్టోబర్ 9 నుంచి నవంబర్ 9 లోపు ఎన్నికల ప్రక్రియ ముగించనున్నట్లు వెల్లడించారు. ఇక్కడివరకు బాగానే ఉన్నా.. రిజర్వేషన్ల కేటాయింపు పలు గ్రామాల్లో గందరగోళంగా మారింది. ఓ గ్రామంలో మూడు స్థానాలు ఎస్సీ రిజర్వేషన్లు కేటాయించగా ఆ గ్రామంలో ఇద్దరు ఓటర్లు మాత్రమే ఉండటం చర్చనీయాంశమైంది. ఖమ్మం జిల్లా చింతకాని మండలం రాఘవాపురం గ్రామంలో ఒకే ఒక ఎస్సీ కుటుంబం ఉండగా.. తల్లి, కుమారుడు మాత్రమే ఉంటున్నారు

### ఒకే ఓటుకు రిజర్వేషన్ కేటాయింపు..

ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ గ్రామ సర్పంచ్- ఎస్సీ మహిళ, 2వ వార్డు %-% ఎస్సీ మహిళ, 4వ వార్డు %-% ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ అయ్యాయి. దీంతో ఇక సర్పంచ్‌గా తల్లి కాంపల్లి కోటమ్మ, 4వ వార్డు మెంబర్‌గా కొడుకు దావీదు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఏర్పడింది. మరోవైపు నల్లగొండ జిల్లా, మాడుగులపల్లి మండలంలోని అభంగపురం గ్రామంలో ఒక %ూ% ఓటు కూడా లేదు. కానీ ఆ గ్రామంలో %ూ% రిజర్వేషన్ కేటాయించారు. ఇక గజలపురం గ్రామంలో కూడా ఒకే ఒక %ూ% ఓటు ఉంది. ఆ గ్రామం కూడా %ూ% రిజర్వేషన్ వచ్చింది.

### రిజర్వేషన్లు మారుస్తారా?

ఇదే మండలంలో గ్యారకుంటపాలెం గ్రామంలో %ూ% ఓటర్ల ఉండగా ఆ గ్రామంలో మాత్రం రిజర్వేషన్ రాకపోవడం విశేషం. ఈ సమస్య ఇంకా పలు గ్రామాల్లో ఉన్నట్లు తెలుస్తుండగా దీనిపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఉత్కంఠగా మారింది. ఓటర్లు లేని గ్రామాల్లో మళ్లీ రిజర్వేషన్లు మారుస్తారా? లేక జనరల్ అభ్యర్థులకు కేటాయిస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది.